# సింగిల్ పేజీ కథలు

## స్క్రిప్ట్ రాసి చూడు

''ఒసేవ్ రమా! నువ్వు ఉన్నపళంగా బయల్దేరి అర్జంటుగా మా ఇంటికొచ్చేసెయ్! ' అంటూ రాధ ఫోన్ చేస్తే ఆఘమేఘాల మీద వాళ్లింటికి చేరుకున్నాను.

''నీకు పరమాత్మ తెలుసా?'' నేను వెళ్లీ వెళ్ళగానే అడిగింది రాధ.

''ఇప్పుడు ఆయన సంగతెందుకూ?''

''అదేనే! నువ్వు అప్పుడప్పుడూ కథలూ కాకరకాయలూ రాస్తుంటావు కదా! పరమాత్మగారు తనే హీరోగా, తనే నిర్మాతగా, తనే దర్శకుడుగా ఓ సీరియల్ ప్లాన్ చేశార్ట. వాళ్ళు స్క్రిప్ట్ రైటర్ కోసం వెతుకుతున్నార్ట. నేనేమో నీ పేరు చెప్పాను. నీ గురించి వి ఓసారి తీసుకురమ్మన్నారు'' చెప్పింది.

''నీకు పరమాత్మగారెలా పరిచయమయ్యారు? అసలాయన ఎక్కడుంటారు? అయినా ఈ ఫీల్డులో నన్ను మించిన వాళ్లు ఎందరో వున్నారు. వాళ్ళందర్నీ ఒదిలేసి ఆయన నన్ను తీసుకు రమ్మనడం ఏమిటి?'' అనుమానంగా అడిగాను.

''వాళ్లందర్నీ పెట్టుకుంటే పారితోషికం కూడా అంతే భారీగా ఇవ్వాల్సి వుంటుంది. ఈయనసలే బుల్లి నిర్మాత, చిన్న దర్శకుడూనూ! మా సందు చివరే ఉంటారు. పొంతిల్లే! నిన్న శ్రావణ మంగళవారం కదా! ఆయన భార్యకి వాయనమివ్వడానికి వెళ్ళాను ఆవిడ నన్ను చాలాసేపు కూర్చోబెట్టేసింది. నేనూ పరమాత్మగారి నటన గురించి నాకు తోచిన నాలుగు ముక్కలూ మాట్లాడాననుకో! సరిగ్గా అప్పుడే రైటర్ల ప్రసక్తి వచ్చింది. రైటర్లెవరూ తమకి సరిగ్గా సహకరించట్లేదనీ, అ ఇవీ డిమాండ్ చేస్తున్నారనీ, స్క్రిప్ట్ సగంలో ఉండగానే రెమ్యూనరేషనిమ్మని గొడవ చేస్తున్నారనీ ఇలా ఏవేవో చెప్పుకొచ్చింది. ఆ సందర్భంలోనే నాకు నువ్వు గుర్తొచ్చావు. వెంటనే నీ విషయం ఆవిడ చెవిన వేశాను. నిన్ను తీసుకురమ్మన్నారు.'' అంది.

నిజానికి ఈ వార్త నాకేమీ సంతోషం కలిగించలేదు. ఎందుకంటే ఆ రంగం మీద నాకసలు ఇంట్రెస్ట్ లేదు. పైగా ఇది నాకు పూర్తిగా కొత్త ఫీల్డు. అందులో సాదకబాధకాలేవిటో, ఎలా వుంటాయో తెలీదు. ఆమాటే అన్నాను రాధతో. అంతా విని తెలిగ్గా నాలుక చప్పరించేసిందది.

''ఆ! నీ మొహం! నువ్వు పిరిగ్గొడ్డువి. ఇప్పటి హేమాహేమీలంతా ఒకప్పుడు ఈ రంగానికి కొత్తవాళ్లే అయినా నెగ్గుకురాలేదూ! వాళ్ళందర్నీ చూసి ధైర్యం తెచ్చుకుని అడుగు ముందుకు వెయ్యి. అసలంటూ సక్సెస్ అవ్వాలేగానీ అయ్యావంటే పది కథలు రాసుకుంటేగానీ రాని డబ్బు ఒక్కసారే వచ్చి చేతిలో పడిపోతుంది. ఆలోచించక తొరగా పద!'' అంటూ నన్ను తొందరపెట్టింది.

కనీసం రాధ పరువు నిలబెట్టడానికైనా నేనోసారి వెళ్ళి ఆ పరమాత్మగారి భార్యకి మొహం చూపించి రావడం మంచిదనిపించింది.

పరమాత్మగారి భార్య మమ్మల్ని సాదరంగా ఆహ్వానించింది. అప్పుడొచ్చాడు అసలు కేరెక్టర్ పరమాత్మ. ''ఇప్పటి వరకూ మీరెన్ని కథలు రాశారు? ఎన్ని సీరియల్స్ రాశారు?'' పరస్పర పరిచయాలయ్యాక అడిగారు.

''అచ్చయిన కథలు యాభైకి పైనే! సీరియల్ అయితే ఒక్కటి కూడా లేదు'' చెప్పాను.

''సరే! మీకు మేం గైడెన్స్ ఇస్తాం. మేం చెప్పిన ప్రకారం బాగా రాయగలిగితే మా సీరియల్‌కి మీచేతే వర్క్ చేయించుకుంటాం'' అన్నాడాయన. ఆ తర్వాత వాళ్ళావిడ చేత ఏవో బుక్స్ తెప్పించాడు. వాటి లోంచి ఓ రెండు పుస్తకాలు తీసి నా చేతిలో పెట్టాడు. మొదటిది ఓ ప్రముఖ రచయిత్రి నవల. రెండోది ఓ ప్రముఖ కథకుడి కథల సంపుటి.

''మీరు ఆ నవల చదివి దానికి ఒన్ లైన్ ఆర్డర్ రాయాలి. రెండో బుక్ చదివి ప్రతి కథనీ సీన్స్‌గా విభజించి, ప్రతి సీన్‌లో ఉండే పాత్రలకి డైలాగ్స్ రాయాలి'' చెప్పాడాయన.

ఒన్ లైన్ ఆర్డర్‌ని ఎలా రాయాలో, సీన్స్ ఎలా విడగొట్టాలో అన్నీ వివరంగా చెప్పాడు. ఆయన చెప్పినదాన్ని బట్టి చూస్తే టీవీలకి స్క్రిప్ట్ రాయడం చాలా ఈజీ అనిపించింది.

ఇంటికి రాగానే పెన్నూ పేపర్లూ అందుకుని వర్క్ మొదలెట్టేశాను. రాస్తుంటే చాలా హుషారుగా అనిపించింది. కొత్త వర్క్ కదా ఆనందం ఉరకలెత్తుతోంది... థ్రిల్లుంటుంది. ఆ రాత్రి ఎప్పటికో నిద్రపట్టింది. ఆ నిద్రలో అన్నీ కంటి రంగు రంగుల కలలు!

నేను రాసిన మొత్తం వర్క్ తీస్కెళ్ళి పరమాత్మకి ఇచ్చేశాను. అంతా ఓసారి చదివేసి గాఢంగా నిట్టూర్చాడాయన. ఆ తర్వాత అన్నాడు-''మీలాంటి కొత్త వాళ్ళచేత వర్క్ చేయించడం అంటే మాకు రిస్కే. కానీ తప్పదు. మాలాంటి దర్శక నిర్మాతలు సాహసం చెయ్యకపోతే మీ లాంటి అప్‌కమింగ్ రైటర్లంతా అలాగే ఉండిపోతారు. మేం చెయ్యందిస్తేనే కదా మీరూ పైకి రాగలిగేది. అందుకే నేను ప్రతిసారీ కొత్తవాళ్లచేతే స్క్రిప్ట్ వర్క్ చేయించేది. ఈసారి ఆ అవకాశం మీకిచ్చాను'' అన్నాడు.

రాత్రింబవళ్ళూ రాస్తుంటే ఒక్కోసారి సందేహం వచ్చేది, నా ఈ శ్రమ ఫలితం బుల్లితెరమీద కన్పిస్తుందాని. ఆ తర్వాత, ఏకధాటిగా సాగిపోతున్న వర్క్‌కి ఫుల్‌స్టాప్ పడింది. కాదు, పరమాత్మే పెట్టేశాడు. ''మళ్ళీ వర్కేమైనా ఉంటే కబురు పంపిస్తాం! ప్రస్తుతానికయితే మీరు చేయాల్సిన వర్క్ అయిపోయింది'' అంటూ!

నేను మారు మాట్లాడకుండా వచ్చేశాను. జరిగిందంతా విన్న మా రాధ నెత్తినోరూ బాదుకుంది.

''రాసిందానికి డబ్బులడగద్దుటే పిచ్చి మొహమా!'' అంటూ!

''నిన్ను కాదని నేను డబ్బులడగడం ఏం బావుంటుందీ?'' అన్నాను.

''నీ మొహమాటం మండ! నామీద నువ్వుంచిన గౌరవానికి నా గుండె చెరువయిపోతోంది. సర్లే! నేనే ఏదో ఏడుస్తాను'' అంది ఆఖరికి.

''ఏమైనా విశేషాలుంటే ఫోన్ చెయ్యి!'' చెప్పేసి ఇంటికొచ్చేశాను.

తిరిగి రొటీన్ వర్క్‌లోకి వచ్చేశాను.

వారం తర్వాత రాధ దగ్గర్నుంచీ ఫోన్...''వాళ్లు సీరియల్ కోసం అప్లికేషన్ పెట్టార్ట. ధాన్ని టీవీ వాళ్ళు యాక్సెప్ట్ చెయ్యాల్ట. ఆ తర్వాత స్పాన్సర్స్ దొరకాల్ట. ఆ తర్వాత వీళ్ళు సీరియల్ మొదలెడతార్ట. అదంతా పూర్తయ్యేసరికి ఎన్ని యుగాలవుతుందో ఏమో! రెమ్యూనరేషన్ గురించి అడిగితే కొత్త రైటరూ... న్యూ టాలెంటూ... ప్రోత్సాహం... అంటూ ఆవిడ ఏవిటేవిటో మాట్లాడింది. ఈ రంగంలో నిలదొక్కుకోవాలంటే మొట్టమొదట వచ్చే అవకాశాల ద్వారా లభించే ప్రోత్సాహాన్నే చూడాలి కానీ, పారితోషికాల్ని కాదుట! ఏదో బోల్డంత మూట వచ్చి పడిపోతుందని ఆశపడ్డాను. కానీ నా ద్వారా నీకింత నష్టం వస్తుందనుకోలేదు'' అంటూ రాధ ఫోన్‌లోనే బాధపడిపోతుంటే నాకు జాలేసింది.

''పోన్లేవే! పోతే పోయింది. దానికి నేనేం బాధపడట్లేదు. నువ్వు ఫీల్ కాకు'' ఓదార్చి ఫోన్ పెట్టేశాను.

రోజులు గడిచిపోతున్నాయి. నేను ఒక్క టీవీ స్క్రిప్ట్ రాయడానికని ఫైల్ కోసం, పేపర్ల కోసం, రీఫిల్స్ కోసం ఖర్చుపెట్టిన డబ్బంతా రెండు కథల ప్రచురణతో తిరిగి నా చేతికొచ్చేసింది. కథా రచయిత్రిగా నాకంటూ ఓ గుర్తింపు

వచ్చింది. కానీ టీవీ సీరియ సంగతేమైందో
మాత్రం తెలియలేదు. ఇక తెలి ందేమో కూడా!
ఏదేమైనా... అవతలి వ్యక్తి ంమర్థతని, చూడ

కుం ప్రాసీడయిపోవడం పొరపాటయితే...
ఒక్కో సారి ఎదుటివాళ్ళ శక్తి సామర్థ్యాల మీదే మన
జయ పజయాలు ఆధారపడుంటాయన్నది పచ్చి
నిజం అన్న సంగతి నాకు అప్పుడే అర్థమయింది.

**-ఎ.కె.వి.రత్నమాల**
**(హైదరాబాద్)**

# నిజాయితీకి ప్రతిఫలం

గణేశం నిండా పదారే )యినా దాట
కుండానే ఏదో పన్లో చేర ంనుకున్నాడు.
మరీ ఇంత చిన్న వయ స్సులోనే పని
చూసుకోడమేంటి? హా యిగా చదువు
కుని, ఓ మంచి వుద్యో ం చూసు
కుని ఆ తర్వాత పెళ్ళి చేసుకుని
పెళ్ళాం పిల్లలతో హాయి గా గడిపే
యాలిగానీ ఇప్పుడే భార మీదేస్కోవడ
మేంటి? అని ముక్కు ంద వేలేస్కుం
టారెవరైనా!

తనకి పదిహేనేళ్ళు వచ్చేస కే తండ్రి ఈశ్వ
రయ్య గుండెజబ్బుతో చనిపో డం విచారకరం.
గణేశం, తల్లి పార్వతమ్మ దిక్కు లేనోళ్ళుగా మిగిలి
పోయారు. కూలిపని చేస్కుం టూ తనను పదో
తరగతి దాకా చదివించాడు తం డ్రి. ఆ తర్వాత పై
చదువులు చదువుకోవాలంటే ఈ రోజుల్లో సామా
న్యుడికి నెత్తిన పిడుగు పడ్డట్టే! అందులోనూ
గణేశం తండ్రిలేని వాడాయే!


కన్నతల్లి ఆరోగ్యం అం ంత మాత్రమే.
బీడీలు చేస్కుంటూ సంపా ంచే నాల్గురాళ్ళూ
ఇద్దరికీ రెండు పూటలా నా వేళ్ళూ లోపలికి
పోవడానికే సరిపోదు.

'ఒక్కగానొక్క కొడుకునీ ంచి పోషించి వాడి
కో దారి చూపించడం నావల్లకా ప్పుడు నా బుజ్జినా
యన జీవితం సుఖంగా సాగ ట్లా?' అంటూ
కన్నీరు కార్చని క్షణం లేదు పా ర్వతమ్మకి. దాంతో
పార్వతమ్మ ఆరోగ్యం రోజురో జుకీ మరింత క్షీణిం
చిపోవడం చూసి-

'అమ్మా! నేనింక చదువు ను. ఏదైనా పన్లో
చేరతా' అంటూ గణేశం అదే ఏగా అంటూంటే
'నాయనింత కడుపునిండా అ మైనా తింటాడు'
అనుకుని ఇష్టంలేకపోయినా- సరే నీ ఇష్టంరా
అబ్బీ' అన్నమాట తల్లి నో రాగానే 'కన్నతల్లి
కింత తిండైనా పెట్టొచ్చు. జ న్మనిచ్చిన తల్లి ఆక
లితో అలమటిస్తూ కళ్ళముంద మానసికంగానూ,
శారీరకంగానూ కృంగికృశిం పోతుంటే కన్నకొ
డుగ్గా నేనెంతకాలం సహించ ను?' అనుకుని
తల్లి కాళ్ళమీద పడి నిమ్మళంగ లేచాడు గణేశం.

"ధైర్యంగా వుండమ్మా! రోజులు పట్నం
పోయొస్తా. ఏదైనా పని దొరక్క దు. బెంగటిల్లద్దు
సుమా" అంటూ ధైర్యం చెప్పాడు కొడుకు
గణేశం.

తను స్కూలుకెళ్తున్నప్పు ం అప్పుడప్పుడు
'ఏదైనా కొనుక్కుని తిన్రా గణేశం' అంటూ
తండ్రి ఇచ్చిన చిల్లర డబ్బులన్నీ దాచుకున్నాడేమో!
ఇప్పు డంతా తల్లి చేతిలో పెట్టేసరికి ఆశ్చర్యాన్నీ,
అను మానాన్నీ రంగరించి 'ఈ డబ్బంతా ఎక్కడి
దిరా గణేశం?' అంటూ తల్లి గట్టిగా అడిగేసరికి
విషయమంతా కక్కేశాడు చిన్నినాయన. అంతా
లెక్కపెడితే వెయ్యి పైనే వున్నాయి.



పెంత బాధగా వున్నా తెచ్చుకున్న ఆనం
దాన్ని అభినయిస్తూ తల్లికి టాటా చెప్తూ తొంద
రగా వచ్చేస్తానంటూ వేగంగా వెళ్ళిపోయాడు
గణేశం అక్కడి నుండి.

★ ★ ★

' చూడు గణేశం! నేను ఇంటికెళ్ళాల్సిన
పను ది. రావడానికో గంట పట్టొచ్చు. నేనొచ్చే
దాక షాపులో వుండు'' అంటూ వెళ్ళిపోయాడు
యజమాని వైకుంఠం.

షాపులో వుండమని చెప్పాడు సరే! అసలు
గళ్ళాపెట్టెలో ఎంత డబ్బుందో తను చెప్పనూ
లేదు నేను అడగనూ లేదు. ఆ తర్వాత వుండాల్సి
నదా కంటే తక్కువుందేంటని నన్ను నిలదీస్తే నా
గతేం కాను?' ఎందుకైనా మంచిదని గళ్ళాపెట్టె
మెల్లగా తెరచి చూసాడు గణేశం. కళ్ళు చెదిరిపో
యేలా గళ్ళాపెట్టెనిండా యాభైనోట్లూ వంద
నోట్లూ చిందరవందరగా పడున్నాయి. తన పేదరి
కాన్ని ఈ డబ్బు చెదరగొట్టేస్తుందని గణేశానికి
తెలుసు. అందరిలా బియ్యేల్లూ, ఎమ్మేలూ చదు
వుకోకపోయినా, 'పరులసొమ్ము పాముఖంటిది'
అని మాత్రం శ్రద్ధగా చదువుకున్న గణేశం
ఏమైనా గళ్ళాపెట్టె తెరవడం చాలా తప్పని
పాపభీతితో పశ్చాత్తాపపడి పరిహారార్థం తన
జేబులో వున్న పదినోటుని కూడా అందులో
పెట్టేసాడు.

'ఇంటికెళ్ళి భోజనం చేసి త్వరగా వచ్చేయాలి'
అంటూ గణేశాన్ని పంపేసి తను లెక్కబెట్టి గళ్ళాపె
ట్టెలో పెట్టిన మొత్తం సరిగా వుందో లేదో లెక్క
చూస్కుని, పది రూపాయలు అదనంగా వుండ
డంతో జరిగిన విషయాన్ని అంచనావేసి ఆశ్చర్యపో
యాడు యజమాని వైకుంఠం. అందుకు ప్రతిఫ
లంగా-

''పిల్లలేని నాకు, నా ఆస్తికి వారసుడివి నువ్వేరా
గణేశం!'' అంటూ కొంత డబ్బిచ్చి, ''మీ అమ్మగా
రిని కూడా ఇక్కడికే తీస్కొచ్చేయ్. మంచి డాక్టర్‌కి
చూపించి వైద్యం చేయిద్దాం'' అని యజమాని
అంటుంటే, అమాంతం ఆయన కాళ్ళమీద పడి
ఆనందంతో ఇంటిముఖం పట్టాడు గణేశం.

**-కొడుకుల సూర్యసుబ్రహ్మణ్యం**
**(జగిత్యాల)**